ఏప్రెల్ 23, 2014

# ప్రచార డయరీ 23/04/2014

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

## శ్రీమతి వాద్ర గారి బాధ

శ్రీమతి ప్రియాంక వాద్ర తాను రాజకీయాల్లో లేనని దావా చేస్తున్నది. ఆమె తల్లి, తమ్ముడి నియోజక వర్గాల్లో ఆమె వారికి సహాయపడుతున్నది, అదికూడా ఆమె చేయవలసిన పనికాబట్టి. తన భర్త శ్రీ రాబర్టు వాద్రపై వ్యక్తిగత దాడులు తనను బాధిస్తున్నాయని ఆమే నిన్న చెప్పింది, ఆయన పెట్టిన కొన్ని పెట్టుబడులపై వివాదము ఉన్నది. బహిరంగముగా తెలిసినదాని ప్రకారము, ముందస్తు పెట్టుబడులే లేకుండా కొన్ని కొనుగోలు చేయడం, వాటిపై కనీవినీ ఎరుగని రీతిలో లాభాలు గడించడం వాటి విశేషం. మనకు కనబడే దానికంటే దీని వెనుక చాలా దాగి ఉన్నది అని తెలుస్తున్నది.

శ్రీమతి వాద్ర చెప్పింది సబాటే, వ్యక్తిగత దాడులు ప్రజలను నొప్పిస్తాయి, అందువలన వాటికి పాల్పడరాదు. ఆమె రాజకీయ స్నేహితులు కూడా ఈ విషయం తెలుసుకొంటే మంచిది. వారికీ అది తెలిసేఉంటే, ఆమె తమ్ముడు శ్రీ నరేంద్ర మోడీ గారిపై బాల్య వివాహము అనే మాటలను బహిరంగముగా వాడిఉండేవారు కాదు.  కాంగ్రెస్ పార్టీ అహ్మదాబాదుకు చెందిన ఒక మహిళ భద్రత విషయాన్ని "స్నూప్ గేటు" వివాదముగా మార్చి ఉండేవారుకాదు. ఒక వైపు కోర్టులు శ్రీ మోడీ గారిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసే అవకాశమే లేదంటూఉంటే, కాంగ్రెస్ పార్టీ గత 12 ఏండ్లపాటు తప్పుడు ప్రచారానికి ఒడిగట్టడం, నకిలీ కేసులు కాంగ్రెస్ పార్టీ బనాయించడం చేసిఉండేది కాదు.  ఆమె తల్లి గనుక కూతురుమాట విని ఉంటే ఆమె శ్రీ మోదీగారిని "చావుతో వ్యాపారము చేసేవాడు" అనే వ్యాఖ్యను చేసి ఉండేది కాదు.

వ్యక్తిగత దాడుల వలన ప్రజలు బాధకు లోనవుతారని, అందువలన వాటికి పాల్పడరాదని చెప్పిన శ్రీమతి వాద్ర గారితో నేను ఏకీభవిస్తున్నాను.  దానం, ధర్మము లాగా మంచి సలహా ఇచ్చే ముందు దాని అమలును మన ఇంటినుండే ప్రారంభించాలి, అనేది ఆనవాయితీ.

## ఎ.ఎ.పి. యొక్క మతసామరస్య వాదము

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఎ.ఎ.పి.ని అందలాన్ని ఎక్కించాయి, అయితే, లోక్ సభ ఎన్నికలు దానికి చరమగీతం పాడనున్నాయి. ఢిల్లీలో ఎ.ఎ.పి. పాలన దురదృష్ట కరము. అది రాజకీయ సాహసము తప్ప మరేమీ కాదు. దాని

సిద్ధాంతము ప్రజావేశాన్ని చూరగొనడం, ఓట్లు పొందడానికి ఉద్దేశించినది. అది తీవ్ర అవకాశవాదానికి ప్రతీక. ఆ పార్టీ యొక్క మహిళా ప్రతినిధుల్లో ఒకరు తమ మద్దతుదారులకు వారు ఇక మతసామరస్య ధోరణిని విడనాడాలని, మతపరమైన ధోరణిని అవలంభించాలని  చెబుతున్నది. ఒక రాజకీయ పార్టీగానీ లేక దాని ప్రతినిధులు గానీ అటువంటి వ్యాఖ్యలు తమ సొంత పరిధిలో కూడా చేయరాదు. ఆ వ్యాఖ్యలు వారి భావోద్వేగాలకు అద్దం పడుతున్నాయి. అటువంటి వ్యాఖ్యలు ఎ.ఎ.పి. యొక్క ఆదర్శాలను ప్రదర్శిస్తున్నాయి. అనుకోకుండా అయితేనేమి, ఇప్పటివరకు ఉన్న ముసుగు తొలగింది.

**కేప్టన్ గారి ఊహాగానాలు**

కేప్టన్ గారు కేంద్ర ప్రభుత్వానికి సంతకముతో సహా ఇచ్చిన హామీ మేరకు పంజాబు రాష్టములోని నగరాలలో ఆస్తి పన్ను విధించడము జరిగిందని నేను బహిర్గతం చేయడంతో, ఆయన నన్ను "మూడవ స్థాయి అభద్దాలకోరు' అని దూషించారు. ఆయన ఇప్పుడొక క్రొత్త వివరణను ఇస్తున్నారు, దానిని చీఫ్ సెక్రెటరీ గారు తనంతట తానే చేసారని చెబుతున్నారు. నగరాల పునర్నిర్మాణ పథకము క్రింద కేంద్ర నిధులను పొందే నెపముతో దాని నిబంధనల నన్నింటికీ ఒప్పుకొంటున్నట్టు, దానిలో భాగముగా ఆస్తి పన్నును అన్నీ పంజాబులోని నగరాలలో విధిస్తామని హామీ ఇస్తూ కేప్టన్ అమరీందర్ సింగు డిసెంబరు 7, 2006 నాడు సంతకము చేసిన ప్రతిని నేను ఇటీవల మీడియా ముందుంచాను. కానీ కేప్టన్ గారు ఒక ప్రతిపాదనపై సంతకం పెట్టినప్పుడు, దాని అర్థం అతను దేనినుద్దేసించి ఆ పని చేసారో అదే అని మనము ఊహించుకోవాలని ఆయన వాదన. ఆయన 1984 కల్లోలాల్లో జగదీశ్ టైట్లర్ హస్తం లేదని అన్నప్పుడు దానికి ఆయన ఇచ్చే అర్థం అతను టైట్లర్ ఏ తప్పూ చేయలేదని మాత్రం కాదు. కానీ అటువంటి ఊహాగానాలకు కట్టుకథల్లో స్థానం ఉండవచ్చేమోగానీ, నిజ జీవితములో మాత్రం కాదు.

*****